# శ్రీ ఆదిశంకరాచార్యులవారి

# వివేకచూడామణి - 2



: వ్యాఖ్యాత :

**"అభినవ వ్యాస", "జ్ఞానప్రపూర్ణ"**


## శ్రీ దేవిశెట్టి చలపతిరావు B.Sc[Ag]

వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.

**Website : WWW.SRICHALAPATHIRAO.COM**

**Email : care@srichalapathirao.com**

**Contact : +91 80085 39770 / +91 98862 65225**




Contact : (Mobile) 80085 39770 / (Land Line) 08647 254716

Email : care@srichalapathirao.com

Visit www.srichalapathirao.com to listen Pravachanas

# మావద్ద లభించు గ్రంధములు

1. కర్మసిద్ధాంతం.................................30/-
2. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'భజగోవిందం'............100/-
3. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'తత్త్వబోధ' ............ 200/-
4. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'ఆత్మబోధ' ..............200/-
5. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం'... 100/-
6. భగవాన్ శ్రీ రమణమహర్షులవారి 'ఉపదేశసారం' .........150/-
7. సదాశివ బ్రహ్మేంద్ర స్వాములవారి 'ఆత్మవిద్యావిలాసం'.. 100/-
8. శ్రీ నారదభక్తి సూత్రములు ......................... 200/-
9. శంకరాచార్యులవారి 'వివేకచూడామణి' (8 గ్రంధముల సెట్) 1200/-
10. ఈశావాస్యోపనిషత్తు ......................... 100/-
11. కేనోపనిషత్తు ..................................100/-
12. కైవల్యోపనిషత్తు ............................. 150/-
13. కఠోపనిషత్తు ............................. 350/-
14. ముండకోపనిషత్తు ............................. 200/-
15. మాండూక్యోపనిషత్తు ......................... 200/-
16. ముక్తికోపనిషత్తు ............................. 300/-
17. బ్రహ్మసూత్రములు – 1 ......................... 200/-
18. బ్రహ్మసూత్రములు – 2 ......................... 300/-
19. గీతమాలిక .......................................150/-
20. శ్రీమద్భగవద్గీత (18 గ్రంధముల సెట్) .............. 2000/-

**మొత్తం 44 గ్రంధములు (postal charges) తో కలిపి – 6,950/-**

**మావద్ద లభించే అన్ని పుస్తకముల వివరముల కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయండి :**

**http://www.srichalapathirao.com/catalog**

**PAYTM OR GOOGLEPAY us using : 9538858115**

**OR us Using 9538858115**

**Pay us through Net Banking :**

**http://srichalapathirao.com/PDFs/Bank.pdf**

**మీకు మరేదైనా సందేహం ఉంటే care@srichalapathirao.com కు ఈమెయిల్ పంపగలరు లేదా +91 80085 39770 OR +91 95388 58115 నంబర్ కు ఫోన్ చేయగలరు.**

**అన్ని పుస్తకములను లేదా కొన్ని పుస్తకములను లేదా గురుముఖతా ప్రవచనములను (వీడియో ప్రవచనముల కొరకు) శ్రవణం చేయుటకు DVD, External Hard Disk లేదా Audio CD, Pen Drive కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయండి :**

**http://www.srichalapathirao.com/catalog**

# గురుపాదుకలు ఎట్టివి?

**గురుపాదుకలు :-**

1. అంతులేని సంసార సాగరాన్ని తరింపజేసేవి.

2. గురువు యందు భక్తిని కలిగించేవి.

3. మనలో విషయవైరాగ్యాన్ని కలిగించేవి.

4. మనం పూజించటానికి తగినవి.

5. చంద్రుని చూస్తే సముద్రానికి పరవశం - జ్ఞానికి అంతటి పరవశం కలిగించేవి.

6. దురదృష్టాలను తొలగించే మేఘ మాలికల వంటివి.

7. కష్ట పరంపరలను దూరం చేసేవి.

8. శరణు పొందినవారి దారిద్ర్యాన్ని తొలగించి సంపదలను (జ్ఞాన) కలిగించేవి

9. మూగవారిని మాట్లాడించగలిగేవి (వాగ్ధోరణి కలిగిన వారౌతారు)

10. హితాన్ని - మేలును చేకూర్చేవి.

11. తామర పూలలాగా అందమైనవి. (బురదలో పుట్టినవి - నేలపై నడిచేవి)

12. మానవునిలోని మోహాన్ని - భ్రాంతిని తొలగించేవి.

13. శరణన్న వారి కోరికలను తీర్చేవి.

14. నమస్కరించిన రాజుల కిరీటాలలోని రత్నకాంతులనే నదిలో ఈదే మత్స్య కన్యలవంటివి.

15. నమస్కరించిన వారికి రాజగౌరవాన్ని కల్పించేవి.

16. పాపాలనే చీకట్లను సూర్యుని లాగా తరిమివేసేవి.

17. మూడు రకాల తాపాలనే పాములను సంహరించే గరుడుని వంటివి.

18. భవ రోగమనే సముద్రాన్ని ఎండించే బడబాగ్ని వంటివి.

19. శమాది షట్క సంపత్తిని కలుగజేసేవి.

20. సమాధి, దానవ్రతాలలో దీక్ష నిచ్చేవి.

21. పరమాత్మ పాదాలపై స్థిర భక్తిని కలిగించేవి.

22. ఆత్మదర్శనంలో నిమగ్నులైన వారి కోరికలు తీర్చేవి.

23. ఆనందంతో కూడిన జ్ఞానదృష్టిని కలిగించేవి.

24. మనస్సులో స్వచ్ఛమైన భావాలను కలిగించేవి.

25. కామక్రోధాలను తొలగించేవి.

26. మోక్షాన్ని ఇచ్చేవి.

- అట్టి గురుపాదుకలకు నమస్కారము

## I. బ్రహ్మం - స్వభావం

**శ్లో || అతః పరం బ్రహ్మ సదద్వితీయం**
**విశుద్ధ విజ్ఞాన ఘనం నిరంజనం**
**ప్రశాంతమాద్యంత విహీనమక్రియం**
**నిరంతరానంద రసస్వరూపం 237**

**శ్లో || నిరస్త మాయాకృతసర్వభేదం**
**నిత్యం సుఖం నిష్కలమ ప్రమేయం**
**అరూపమవ్యక్త మనాఖ్యమవ్యయం**
**జ్యోతిః స్వయం కించిదిదం చకాస్తి 238**

**ప్రతి:-**

అతః=అందువల్ల (అంతా బ్రహ్మమేగనుక); పరంబ్రహ్మ=పరమాత్మ; సత్=ఎల్లప్పుడు ఉండేది; అద్వితీయం=రెండవదేదీ లేని ఏకమైనది; విశుద్ధ విజ్ఞానఘనం=శుద్ధజ్ఞాన స్వరూపమైనది; నిరంజనం=ఏ కల్మషాలు లేనిది; ప్రశాంతం=పరమ ప్రశాంతమైనది; ఆద్యంత విహీనం=ఆది అంతములు లేనిది; అక్రియం=ఏ పనులు చేయనిది; నిరంతర ఆనంద రస స్వరూపం=ఎడతెగని ఆనంద రసమే రూపముగా గలిగినది; మాయాకృత సర్వభేదం=మాయచే కల్పించబడ్డ భేదాలను; నిరస్త=పోగొట్టినది; నిత్యంసుఖం=ఎప్పుడూ సుఖంగా ఉండేది; నిష్కలం=భాగాలులేనిది; అప్రమేయం= సాటిలేనిది; అరూపం=రూపంలేనిది; అవ్యక్తం=ఇంద్రియాలకు గోచరించనిది; అనాఖ్యం=నామంలేనిది; అవ్యయం=నాశనంలేనిది; స్వయంజ్యోతిః=స్వయం ప్రకాశమైనది అయిన; ఇదం=ఈ బ్రహ్మము; కించిత్ చకాస్తి=దివ్యంగా ప్రకాశిస్తుంది;

**వ్యాఖ్య:-** దేహేంద్రియ మనోబుద్ధులను క్షేత్రమని, అనాత్మ అని, జడమని అంటాం. వీటికి చైతన్యాన్నిచ్చే - కదిలించే శక్తిని - అద్భుత దివ్యశక్తిని ఆత్మ అని, శుద్ధచైతన్యమని అంటాం. ఆత్మ సాన్నిధ్యంలోనే ఈ దేహేంద్రియ మనోబుద్ధులు పనిచేస్తాయి. అయితే వాటి పనులతో గాని - ఆ పనుల యొక్క మంచి చెడ్డలతో గాని, వాటి ఫలితాలతో గాని ఆత్మకేమీ సంబంధం లేదు.

ఇంతకూ నేనెవరిని? దేహేంద్రియ మనోబుద్ధులు నేనా? లేక ఆత్మను నేనా? - నేను ఆత్మనే గాని అనాత్మను కాను. క్షేత్రమును కాదు. ఐతే నేను 'ఆత్మను' అని అనిపించటం లేదు. గుర్తుండటం

లేదు. 'నేను దేహాన్ని' అని బాగా అనిపిస్తున్నది. అదే గుర్తుంటున్నది. అదే భావన స్థిరంగా ఉంటున్నది. ఎందువల్ల ఇలా?

అనేక జన్మల నుండి ఇదే అలవాటు. ఇదే అజ్ఞానం. ఇదే మాయ. "నేను దేహాన్ని అని అనుకోవటం, నేను ఆత్మను అని అనుకోక పోవటం". సరే. ఇప్పుడు - ఈ జన్మలో ఏ పూర్వపుణ్య విశేషం వల్లనో గురువు ద్వారా నా నిజస్వరూపం - స్వస్వరూపం ఏమిటో తెలుసుకున్నాను. "నేను ఆత్మనే గాని దేహాన్ని కాదు" అని - తెలుసుకున్నానే గాని ఆ భావనలోనే స్థిరంగా ఉండలేక పోతున్నాను. మళ్ళీ మళ్ళీ పొరపాటు బడుతున్నాను. మళ్ళీ మళ్ళీ దేహాన్నే అనుకుంటున్నాను. ఆత్మను దర్శించలేక పోతున్నాను. కారణం ఏమిటి?

మనస్సు ఆలోచనలు లేకుండా ప్రశాంతంగా ఉండకపోవటమే. మనస్సు శాంతంగా ఉంటే ఆలోచనలన్నీ నేను ఆత్మను అనే నమ్మకంతోనే ఉంటున్నాయి. మనసు అశాంతిగా - ఆందోళనగా - ఉద్రేకంగా - కర్మలతో తాదాత్మ్యం చెంది ఉంటే - చేసే కర్మలలో మునిగి ఉంటే - ఇక్కడి ఆశలు - కోరికలు - భోగాలు - రోగాలు - వీటిలో ఇరుక్కొని ఉంటే నేను ఆత్మను అని ఒక్క క్షణమాత్రం కూడా అనిపించదు. అసలు గుర్తుండదు.

కనుక ఆత్మదర్శనం కావాలంటే -

మనస్సు శాంతంగా ఉండాలి. ఎలాంటి ఉద్రేకం లేకుండా ఉండాలి. ఆలా ఉండాలంటే మనస్సు ప్రాపంచిక విషయాలలో - భోగాలలో మునిగి ఉండరాదు. అలా మునగకుండా ఉండాలంటే మనస్సుకు అంటిన వాసనలు ప్రక్షాళణమై పోవాలి. తుడిచిపెట్టుక

పోవాలి. శుభ్రం కావాలి. శుద్ధం కావాలి. వాసనలు కడిగి వేయబడితే మనస్సు శుద్ధమౌతుంది. ప్రశాంతమౌతుంది. మనస్సు ప్రశాంతమైతే ఆత్మదర్శనం అవుతుంది -

వాసనాక్షయానికి (1) జపసాధన బాగా ఉపయోగపడుతుంది. దానికి తోడుగా (2) అభ్యాసం కావాలి. ఏమిటా అభ్యాసం?

మన వ్యక్తిత్వంలో ఒక భాగం నిరంతరం మనం చేసే పనులను, మనలో కలిగే ఆలోచనలను, భావాలను నిత్యమూ - నిరంతరమూ పరిశీలన జరుపుతూ ఉండాలి. ఏమని? జరుగుతున్న పనులు, కలుగుతున్న ఆలోచనలు, వస్తున్న అనుభవాలు ఈ క్షేత్రంలో ఏ భాగానికి చెందినవి? అని. పనులు దేహేంద్రియాలకు చెందినవని; ఆలోచనలు, అనుభవాలు మనస్సుకు చెందినవని; తెలివితో వేసే పథకాలు - బుద్ధికి చెందినవని; - ఇలా గుర్తించి - నిజంగా ఇవన్నీ ఆత్మనైన నాకు సంబంధించినవి కాదని - నేను వీటన్నిటికి వేరుగా - దూరంగా ఉండి గమనించే సాక్షిని అని గుర్తించాలి. మూడు అవస్థలను కూడా గుర్తించే సాక్షిగా ఉండాలి. అవస్థలను తెలుసుకుంటున్నాం. కనుక ఆ అవస్థలు నావి కాదు. వాటికన్నా నేను వేరుగా ఉన్నాను అని గుర్తించాలి.

ఇలా గుర్తించటానికి ప్రయత్నిస్తుంటే - సాధన చేస్తుంటే - చాలా కాలానికి నేను ఆత్మను - దేనికీ అంటని ఆత్మను అని గుర్తుంచుకో గలుగుతాం. అయితే గుర్తుంచుకొంటే చాలదు. ఆత్మగా ఉండిపోవాలి. అలా ఉండి పోవాలంటే ఆత్మ ఎలా ఉంటుందో తెలియాలి.

కుర్చీ అని పైకి గాని, మనస్సులో గాని అనుకున్నావు. కళ్ళు మూసుకున్నావు. నీ కళ్ళ ముందు కుర్చీ కనిపిస్తుంది. అలాగే నేను రాక్షసుణ్ణి - ఆంజనేయుణ్ణి - బల్లిని - నల్లిని - తేలును - కుక్కను ----- ఇలా అనుకుంటూ కళ్ళు మూసుకుంటే చాలు ఆయా రూపాలు కళ్ళ ముందు మెదులుతాయి.

అయితే నేను 'ఆత్మను' అని అనుకొని కళ్ళు మూసుకో. ఏం కనబడుతున్నది? నీ కన్నుల ముందు. ఏమీ కనిపించదు. ఏదో కనిపిస్తుంది ఏమీ తోచక. ఎందుకంటే ----

ఆత్మ ఏదో ఒక రూపంతో లేదు. నిరాకారం. పోనీ నేను 'మంచివాణ్ణి' - అనుకుంటే రూపం ఏదీ కనిపించకపోయినా కొన్ని భావాలు కనిపిస్తాయి. అందరికీ సాయం చేస్తున్నట్లో - ఓర్పుగా - సహనంగా ఉన్నట్లో. - కాని ఆత్మను అలా భావాల ద్వారా - గుణాల ద్వారా కూడా గుర్తించ లేకపోతున్నాం. కారణం అది నిర్గుణం గనుక. అంటే ఆత్మకు ఆకారం లేదు గనుక - గుణాలు లేవు గనుక గుర్తించలేక పోతున్నాం. భావించలేక పోతున్నాం.

అట్టి అనిర్వచనీయము, అచింత్యము, అనిర్దేశ్యము; భావాతీతము, గుణాతీతము, రూపాతీతము అయిన ఆత్మను మనం దర్శించాలంటే ఏదో విధంగా దానిని భావించగలగాలి. అలా భావించటానికీ ఇక్కడ రెండు శ్లోకాల్లో 20 లక్షణాలను (విశేషణాలను) చెప్పారు. ఇవి సూటిగా ఆత్మను నిర్వచించి చెప్పలేవు. అయితే అన్ని విశేషణాలను కలిపి ఆలోచన సాగించినట్లైతే మనలో ఆత్మను గురించిన ఒక రూపం గాని రూపం స్థిరపడిపోతుంది. ఈ లక్షణాలన్నీ ప్రగాఢధ్యానంలో ధ్యానించటానికి

# మావద్ద లభించు గ్రంధములు

1. కర్మసిద్ధాంతం.........................................30/-
2. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'భజగోవిందం'..............100/-
3. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'తత్త్వబోధ' .............. 200/-
4. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'ఆత్మబోధ' ................200/-
5. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం'... 100/-
6. భగవాన్ శ్రీ రమణమహర్షులవారి 'ఉపదేశసారం' ........150/-
7. సదాశివ బ్రహ్మేంద్ర స్వాములవారి 'ఆత్మవిద్యావిలాసం'.. 100/-
8. శ్రీ నారదభక్తి సూత్రములు ............................ 200/-
9. శంకరాచార్యులవారి 'వివేకచూడామణి' (8 గ్రంధముల సెట్) 1200/-
10. ఈశావాస్యోపనిషత్తు ..................................... 100/-
11. కేనోపనిషత్తు ...............................................100/-
12. కైవల్యోపనిషత్తు .......................................... 150/-
13. కఠోపనిషత్తు ............................................. 350/-
14. ముండకోపనిషత్తు ....................................... 200/-
15. మాండూక్యోపనిషత్తు ..................................... 200/-
16. ముక్తికోపనిషత్తు ........................................ 300/-
17. బ్రహ్మసూత్రములు – 1 ..................................... 200/-
18. బ్రహ్మసూత్రములు – 2 ..................................... 300/-
19. గీతమాలిక ...................................................150/-
20. శ్రీమద్భగవద్గీత (18 గ్రంధముల సెట్) ................. 2000/-

**మొత్తం 44 గ్రంధములు (postal charges) తో కలిపి – 6,950/-**

**మావద్ద లభించే అన్ని పుస్తకముల వివరముల కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయుండి :**

**http://www.srichalapathirao.com/catalog**

**PAYTM OR GOOGLEPAY us using : 9538858115**

**OR** **us Using 9538858115**

**Pay us through Net Banking :**

**http://srichalapathirao.com/PDFs/Bank.pdf**

**మీకు మరేదైనా సందేహం ఉంటే care@srichalapathirao.com కు ఈమెయిల్ పంపగలరు లేదా +91 80085 39770 OR +91 95388 58115 నంబర్ కు ఫోన్ చేయగలరు.**

**అన్ని పుస్తకములను లేదా కొన్ని పుస్తకములను లేదా గురుముఖతా ప్రవచనములను (వీడియో ప్రవచనముల కొరకు) శ్రవణం చేయుటకు DVD, External Hard Disk లేదా Audio CD, Pen Drive కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయుండి :**

**http://www.srichalapathirao.com/catalog**